ముత్యాలమ్మ దయతో అంతా శుభం

సిద్దిపేట, ఆగస్టు 11 : ముత్యాలమ్మ దయతో పొన్నాల గ్రామం దినాదినాభివృద్ధి చెందాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం గ్రామంలో ముత్యాల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. గ్రామంలో అందరూ కలిసి ముత్యాల పోచమ్మ ను ప్రతిష్ఠించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని కులాల భాగస్వామ్యంతో అద్భుమైన కార్యక్రమం నిర్వహించిన గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును గ్రామస్తులు సన్మానించారు.

ముత్యాల పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో దాసంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన

సిద్దిపేట, ఆగస్టు 11 : పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్ చౌరస్తాలో ఉన్న ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఆదివారం దాసంజనేయ స్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు హరీశ్‌రావుకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహకులు హరీశ్‌రావును సన్మానించారు. ఆయన వెంట

బాధిత కుటుంబానికి పరామర్శ

సిద్దిపేట, ఆగస్టు 11 : సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డి పల్లి ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు కొడాలి కృష్ణ గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

విగ్రహ పునఃప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఘనంగా స్వాతినక్షత్ర పూజలు

సిద్దిపేట, ఆగస్టు 11 : పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగచార్యులు, శ్రీనివాసా చార్యులు, రామకృష్ణ చార్యులు, సాయికృష్ణ, నచికేత్‌ల ఆధ్వర్యంలో సుదర్శన నరసింహ యాగం, పంచ కలశ అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేశ్,కోడూరి శ్రీనివాస్,సత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సహవాసం

- మున్సిపల పరిధిలో తిష్టవేసిన సమస్యలు
- రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో ప్రజల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 11 : మున్సిపల్ పరిధిలో సమస్యలు తిష్టవేశాయి. వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై నీరు నిలిచి నడిచేందుకు అవస్థలు పడుతున్నారు. గుంతలు ఏర్పడడంతో వాహనదారులు వెళ్లేందుకు జంకుతున్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నది. దీంతో దోమలు వృద్ధి చెంది రోగాలకు నిలయంగా మారుతున్నది. రోడ్లపైనే చెత్తను వేస్తున్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తెస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పలువురు అధికారులు స్థానికంగా లేకపోవడంతోనే ఈ సమస్యలు చుట్టుముడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హుస్నాబాద్‌లోని ఒకటో వార్డులో వర్షపు నీటితో బురదమయమైన రహదారి

చర్యలు తీసుకుంటాం

వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే వారిని నియమించాం. అందుబాటులో లేని వారిపై చర్యలు తీసుకుంటాం.

- మల్లికార్జున్ గౌడ్, కమిషనర్, మున్సిపాలిటీ, హుస్నాబాద్

'మల్లన్న' అంతరాలయంలో ఫొటోలు, వీడియోలు నిషేధం

చేర్యాల, ఆగస్టు 11 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలోని స్వామి, అమ్మవార్ల అంతరాలయంలో ఫొటోలు, వీడియోలు తీయడంపై నిషేధం విధిస్తున్నట్లు ఈవో బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లన్న ఆలయంలో స్వామి వారితో అమ్మవార్ల నిజరూపాల ఫొటోలు, వీడియోలు తీయడం, గర్భాలయంలో స్వామి వారి ముందు ఫొటోలు దిగి వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నట్లు దేవాదాయ శాఖ దృష్టికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం నుంచి అంతరాలయంలో ఎలాంటి ఫొటోలు, వీడియోలు తీయకుండా నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. అందరూ సహకరించాలని కోరారు.

ఆకట్టుకున్న ఒగ్గు కథ

బెంగుళూరు యూనివర్సిటీలో కళాకారుల ప్రదర్శన

చేర్యాల, ఆగస్టు 11 : కొమురవెల్లి మల్లన్న ఒగ్గు కథా కళా బృందం ఆధ్వర్యంలో బెంగళూర్ నగర క్రైస్ట్ యూనివర్సిటీలో నిర్వహించిన ఒగ్గు కథ పలువురిని ఆకట్టుకుంది. భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం, బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మీడియా స్టడీస్ క్రైస్ట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఒగ్గు కథ కళా బృందం సింగారపు రాజ్‌కుమార్‌యాదవ్, కుమారస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో మక్కపల్లి మల్లేశం, సింగారపు ఓదయ్య, జక్కుల రాయమల్లు, నక్క చంద్రయ్య, సింగారపు భూమ య్య, మక్కపల్లి మల్లికార్జున్, బాల్కం సూ ర్య, నక్క శివరాం, తొట్ట స్వామి కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, క్రైస్ట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కుమార స్వామికి కొమురవెల్లి మల్లన్న ఒగ్గు కథ బృందం కృతజ్ఞతలు తెలియజేసింది.

మృతుడి కుటుంబానికి స్నేహితుల అండ

మృతుడి కూతురుకు డిపాజిట్ పత్రాన్ని అందిస్తున్న స్నేహితులు

మద్దూరు (ధూళిమిట్ట), ఆగస్టు 11 : మండలంలోని లింగాపూర్‌కుకి చెందిన మీస నర్సింహులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థికంగా అండగా నిలిచారు. ధూళిమిట్ట హైస్కూల్‌లో 2004-05లో మీస నర్సింహులతో కలిసి పదో తరగతి పూర్తి చేసిన స్నేహితులంతా కలిసి రూ.55వేలు నర్సింహులు కూతురు పేరు మీద స్థానిక పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు స్నేహితులు డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో శెవొల్ల సంపత్, శెవొల్ల కృష్ణ, వినోద్, చిరంజీవి, సాగర్, రమేశ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, ఆగస్టు 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం దుబ్బాక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి 400 మంది లబ్ధిదారులకు రూ.70లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో అగ్రగామిగా నిలిచి, ప్రపంచస్థాయిలో మన్ననలు పొందిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో నిధులు లేక పట్టణాలతో పాటు గ్రామాలు పల్లెల్లో పారిశుధ్యం పడికేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామ పంచాయతీలకు పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గంలో మల్లన్న సాగర్ ద్వారా గతేడాది 1.70 లక్షల ఎకరాలకు నీరందిస్తే, ఈ ఏడాది సాగునీరు అందక 20 ఎకరాల్లో కూడా పంట సాగు చేయలేని దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, మాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు రొట్టె రాజమౌళి, ఎల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, నారాగౌడ్, భూంరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఆగస్టు 11 : అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని జంగపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కంచం రాజు ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి మాజీ సర్పంచ్ కంచం రాజు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

హుస్నాబాద్, ఆగస్టు 11 : పట్టణంలో గ్రంథాలయ భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందని, దీనిని పూర్తి చేసేందుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే పొన్నంను కోరారు. ఆదివారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భవన నిర్మాణ పనులు ప్రారంభించగా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ రూ.50లక్షల నిధులు వెం టనే ఇస్తామని చెప్పగా కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టారని, ఇప్పటి వరకు నిధులు రాలేదన్నారు. వీటితో పాటు మరో రూ.30లక్షల నిధులు వస్తేనే భవన నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే, మం త్రి పొన్నం ప్రభాకర్ స్పందించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరా రు. లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యం లో నిరుద్యోగులు, విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు వేల్పుల రాజు, ఎనగందుల శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో నిర్లక్ష్యం

గజ్వేల్, ఆగస్టు 11 : ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నదని డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెలలు గడుస్తున్నా హామీలుగానే మిగిలిపోతున్నాయని, రుణమాఫీ పేరుతో నెల రోజులుగా ఖాతాలను హోల్డ్‌లో పెట్టడంతో పింఛన్లు తీసుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రుణమాఫీకి పింఛన్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి యథావిధిగా తిరిగి రుణాలు ఇవ్వాలన్నారు. కౌలు రైతులకు ఇస్తామన్న హామీలపై దృష్టి పెట్టాలని, మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం

- వృద్ధులు, చిన్నారులపై దాడులకు దిగుతున్న కుక్కలు
- బెంబేలెత్తిపోతున్న జనం

కూటిగల్‌లో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 11 : మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ఎదురొచ్చిన వారి వెంట పడుతూ కరుస్తున్నాయి. దీంతో ప్రజలు రోడ్లపై నడవాలంటే జంకుతున్నారు. వృద్ధులు, చిన్నారులపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. రాత్రి వేళల్లో కుక్కల భయానికి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. వాహనదారులకు అడ్డుగా రావడంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల పలు గ్రామాల్లో కుక్కలు దాడి చేయడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. కొన్ని గ్రామాల్లో గొర్రెలు, మేకలు, పశువులు, పెంపుడుకోళ్లను కుక్కలు వేటాడుతున్నాయి. ఈ నెల 6న మద్దూరులో నంగి చంద్రయ్య, నంగి కొమురయ్యలకు చెందిన గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 81 జీవాలు మృతి చెందాయి. గతంలో మద్దూరు, రేబర్తి, గాగిల్లాపూర్ తదితర గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరిగాయి.

కుక్కల నియంత్రణపై పట్టింపేది

గ్రామాల్లో వీధి కుక్కలను నియంత్రించడంలో గ్రామ పంచాయతీలు విఫలమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కుక్కలను అటవీ ప్రాంతాల్లోకి తీసుకెళ్లడం లేదా వాటికి ప్రత్యేకమైన ఇంజక్షన్లు ఇచ్చి ఉత్పత్తిని నిరోధిస్తే కుక్కల బెడద తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ప్రసన్నహరికృష్ణ, టి.రాజు

గజ్వేల్, ఆగస్టు 11: టీవైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్‌లో పోటీ పరీక్షలపై ఉచితంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ విద్యావేత్త ప్రసన్నహరికృష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించాలంటే మనం చేరుకునే గమ్యాన్ని నిర్దేశించుకొని చదవాలన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే సందర్భంలో ఎలాంటి అంశాలను చదవాలనే వాటిపై చర్చించాలన్నారు. అవగాహన సదస్సుకు హాజరైన అభ్యర్థులకు విన్నర్ పబ్లికేషన్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీవైఆర్ సఫౌండేషన్ చైర్మన్ టి.రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొమురవెల్లి: గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కొమురవెల్లి, ఆగస్టు 11 : మండలంలోని గురువన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారందరూ 10 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. పాత జ్ఞాపకాలను నేమరువేసుకొన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, సంతోశ్‌రెడ్డి, బాలరాజు, సమ్మయ్య, ఆంజనేయులు, రాజు, బాలకిషన్, శ్రీకాంత్, గౌరీశంకర్ రాము, పూర్వ విద్యార్థులు సంజు, అఖిల్, అనిల్, నాగరాజు, హరికిషన్, కుమారస్వామి, మనీషా, నిర్మల, లావణ్య కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఆకునూరులో..

చేర్యాల, ఆగస్టు 11 : పట్టణంలో జీఎన్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం మండలంలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు.

చేర్యాల :సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

ఉచిత వైద్య శిబిరం

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 11 : హుస్నాబాద్‌లోని ఆరపల్లిలో జనవికాస ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో కరీంనగర్ సీపీఎం దవాఖాన వైద్యులు షుగర్, బీపీ, మోకాళ్ల నొప్పితోపాటు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు అనుదీప్‌బచ్చు, కౌన్సిలర్ మ్యాదరబోయిన శ్రీనివాస్, హుస్నాబాద్ బాలవికాస సెంటర్ మేనేజర్ జ్యోతి, బాలికాస కోఆర్డినేటర్స్ నిర్మల, శ్రీమతి, లత, రజిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బైరాన్‌పల్లిలో చెట్ల నరికివేతకు యత్నం

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 11 : పాఠశాలలో కొంతమంది అక్రమంగా చెట్లను నరికివేస్తుండగా యువకులు అడ్డుకున్న ఘటన ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కొన్నేండ్ల నాటి సుబాబుల్ చెట్లను సెలవు రోజున గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా నరికి సొమ్ముచేసుకునేందుకు గ్రామానికి చెందిన ఓ కలప వ్యాపారి ప్రయత్నించాడు. దీంతో గ్రామానికి చెందిన పలువురు యువకులు చెట్ల నరికివేతను అడ్డుకున్నా రు. ఈ విషయమై హెచ్ఎం లక్ష్మారెడ్డిని వివరణ కోరగా తనకు తెలియకుండానే చె ట్లను నరికే ప్రయత్నం చేశారని, చెట్ల నరికివేతకు పలుమార్లు అనుమతి కోసం ఆ వ్యా పారి ప్రయత్నించినా ఒప్పుకోలేదన్నారు.

మజీద్ కమిటీ అధ్యక్షుడిగా మతిన్

మతిన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కమిటీ సభ్యులు

గజ్వేల్, ఆగస్టు 11: గజ్వేల్ మజీద్ కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ మతిన్ ఎన్నికయ్యారు. మజీద్ కమిటీ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉండగా మతిన్‌కు అత్యధికంగా ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా మతిన్‌కు పట్టణానికి చెందిన ముస్లింలు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మజీద్ కమి టీ అభ్యున్నతికి తన శక్తి మేరకు కృషి చేస్తానని, అందరి ఆశీర్వాదంలో మజీద్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

హిందువులపై దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీలో నాయకులు

చేర్యాల, ఆగస్టు 11 : బంగ్లాదేశ్‌లో హిందూ ఆలయాల కూల్చివేతతో పాటు హిందువులపై దాడులను నిరసిస్తూ శనివారం రాత్రి వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువుల ఇండ్లలోకి చొరబడి వారి మాన, ప్రాణాలను దోచుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మారణకాండపై ఐక్యరాజ్యసమితి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామన్నారు. బం గ్లాదేశ్‌లో మృతి చెందిన హిందువులందరికీ కొవ్వొత్తులతో నివాళులర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలి

త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరిస్తున్న యువకులు

గజ్వేల్, ఆగస్టు 11: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగర వేయాలని రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకుడు రామరాజు అన్నారు. ఆదివారం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇంటిపై జెండాను ఎరగవేసి దేశభక్తిని చాటాలన్నారు. ఈ నెల 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలన్నారు. కార్యక్రమంలో కనక చారి, రాజకుమార్, భాస్కర్, మల్లేశం, లక్ష్మినర్సయ్య, అనిల్ పాల్గొన్నారు.

భార్యపై హత్యాయత్నం.. భర్త అరెస్టు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 11 : భార్యపై హత్యాయత్నం చేసిన భర్తను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సిద్దిపేట వన్‌టౌన్ సీఐ లక్ష్మీబాబు ఆదివారం రాత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన నీలం రాజు శనివారం రాత్రి తన భార్య అనితపై అనుమానంతో గ్రానైట్ రాయితో దాడి చేసి హత్య చేసేందుకు విఫలయత్నం చేశాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని బంధువులు, చుట్టు ప్రక్కల వారు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు రాజును అదుపులోకి తీసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అంతకు ముందు దవాఖానలో చికిత్స పొందుతున్న అనితను ఏసీపీ మధు, సీఐలు పరామర్శించి ఘర్షణకు కారణాలను తెలుసుకున్నారు.

నాచగిరిక్షేత్రం.. భక్తజన సంద్రం

సత్యదేవుని వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

వర్గల్, ఆగస్టు 11 : నాచగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం ఆయా ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో సందడిగా మారింది. సెలవుదినం కావడంతో భ క్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పలువురు కుటుంబ సమేతం గా సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు ఇబ్బంది కలగకుండా ఈవో అన్నపూర్ణ, ఎస్ఏ సుధాకర్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ పాండు, సిబ్బంది నరేందర్ గౌడ్ పర్యవేక్షించారు.

రేపు అమరవీరుల కుటుంబాల సన్మాన సభ

మాట్లాడుతున్న రాజేందర్

సిద్దిపేట టౌన్, ఆగస్టు 11 : మాదిగ అమరవీరుల కుటుంబాలను ఈ నెల 13న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సన్మానిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాషాపాక రాజేందర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రాజేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం బీజేఆర్ భవన్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాల మూలంగానే ఎస్సీ వర్గీకరణ జరుగుతున్నదన్నారు. ఈ సభకు సిద్దిపేట జిల్లా నుంచి మాదిగ ఉపకులాలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజేందర్, వెంకటేష్, నరసింహులు, నాగరాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారం అందజేత

పురస్కారం అందుకుంటున్న శ్రీనివాస్

బెజ్జంకి, ఆగస్టు 11 : మండలంలోని లక్ష్మీపూర్‌కు చెందిన వడ్లకొండ శ్రీనివాస్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జై గౌడ సేన జాతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పుస్కారాన్ని సంఘ అధ్యక్షుడు మోర్ల ఏడుకొండలు అందజేశారు. పురస్కారం పొందడంపై శ్రీనివాస్‌ను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న గోపాల స్వామి

సిద్దిపేట, ఆగస్టు 11 : ఆశ వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని.. సమ్మెకాలపు ఒప్పందాలను ఆమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు నష్టం కల్గించే పరీక్ష విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఫిక్స్‌డ్ జీతంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో సీఐటీయూ తరపున ఉధృతంగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, పద్మ, మంజుల, ప్రవీణ, భాగ్యలక్ష్మి, బాలమణి, మంజుల రజిత, శారద, వరలక్ష్మి, సంతోష లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భవనంపై నుంచి కిందపడ్డ ఉద్యోగి

చేర్యాల, ఆగస్టు 11 : రెండంతస్తుల భవనంపై నుంచి ఓ ప్రైవేట్ ఉద్యోగి కింద పడి తీ వ్రంగా గాయపడిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. ఆం ధ్రప్రదేశ్ రాష్ర్టానికి చెందిన నాగేశ్వర్ రావు మండలంలోని అర్జునపట్ల శివారులోని సింప్లీఫ్రెష్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు శ్రీనగర్ కాలనీలో కిరాయి ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఇంట్లో నుంచి బయటకు వచ్చి బాల్కనీలో ఫోన్ మాట్లాడుతూ ఒక్కసారిగా భవనంపై నుంచి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో నాగేశ్వర్‌రావును స్థానిక దవాఖానకు తరలించారు. వైద్యులు చికిత్స చేస్తున్నారు.